Telangana State Legal Services Authority
Hyderabad

PM RAHAT SCHEME

(Prime Minister – Road Accident Victims' Hospitalisation and Assured Treatment)

రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో నిరంతరాయంగా వైద్య చికిత్స

ప్రమాదం జరిగిన వెంటనే జీవితాన్ని కాపాడే స్వర్ణ సమయం **(Golden Hour)** లో నూతన జీవితం అందించేందుకు ప్రభుత్వం తోడుంది.



అత్యవసర సమయంలో

112

కు కాల్ చేయండి

PM RAHAT పథకం అంటే ఏమిటి?

రోడ్డు ప్రమాద బాధితులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన ఉచిత వైద్య చికిత్స అందించేందుకు భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం ఇది. ఈ పథకం మోటార్ వాహనాల చట్టం, 1988 లోని సెక్షన్ 162 చట్టబద్ధమైన ఆదేశానికి అనుగుణంగా రూపొందించబడింది.

ఈ పథకం యొక్క ఉద్దేశ్యం

రోడ్డు ప్రమాద బాధితులకు ముఖ్యంగా ప్రమాదం జరిగిన తర్వాత అత్యంత కీలకమైన **స్వర్ణ సమయం** లో సైతం సకాలంలో మరియు నిరంతరాయంగా వైద్య చికిత్స అందించడం.

పథకం ప్రధాన అంశాలు

₹1,50,000 వరకు ఉచిత వైద్య చికిత్స

₹1.5 లక్షల వరకు ప్రతి బాధితునికి ₹1,50,000 వరకు ఉచిత వైద్య చికిత్స (ప్యాకేజీ/క్యాష్‌లెస్) వైద్య చికిత్స.

గరిష్టంగా 7 రోజులు

ప్రమాదం జరిగిన తేదీ నుంచి 7 రోజుల వరకు (పథకం పరిధిలో ఉన్న) వైద్య చికిత్స అందించబడుతుంది.

అత్యవసర చికిత్స

ప్రాణాపాయం లేని సందర్భాలలో 24 గంటల వరకు మరియు ప్రాణాపాయం ఉన్న సందర్భాలలో 48 గంటల వరకు చికిత్స అందించబడుతుంది.

దేశవ్యాప్తంగా అమలు

భారతదేశంలోని అన్ని రకాలరోడ్డు లపై మోటార్ వాహనాల వల్ల జరిగిన ప్రమాద బాధితులకు ఈ పథకం వర్తిస్తుంది.

ఎలా పనిచేస్తుంది?

1 112కు కాల్ చేయండి

ప్రమాదం జరిగిన వ్యక్తి బాధితుల వివరాలు 112 డయల్ చేసి అత్యవసర సహాయం పొందండి.

2 సమీపంలోని ఆసుపత్రికి తరలించండి

అంబులెన్స్ ద్వారా సమీపంలోని పథకం పరిధిలోని ఆసుపత్రికి బాధితుడిని తరలించి చికిత్స ప్రారంభించబడుతుంది.

3 పోలీసుల ధృవీకరణ

పోలీసులు డిజిటల్ విధానం ద్వారా ప్రమాద వివరాలను నమోదు/నిర్ధారణ చేస్తారు.


4 క్యాష్‌లెస్ చికిత్స

అర్హత కలిగిన బాధితునికి చికిత్స అందించి, బిల్లును ప్రభుత్వ పథకం ద్వారా చెల్లింపుల కోసం సమర్పిస్తారు.

ముఖ్యమైన విషయాలు

- ఈ పథకం ప్రమాదం జరిగిన వాహనం యజమాని లేదా డ్రైవర్ కు మాత్రమే కాదు అర్హత కలిగిన ప్రతి రోడ్డు ప్రమాదం బాధితునికి వర్తిస్తుంది.
- సహాయం కోసం, డబ్బు కోసం వేచి ఉండకుండా వెంటనే వన్ వన్ టూ కు కాల్ చేయండి.
- సమీపంలోని నిర్దేశిత ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడుతుంది.
- ప్రమాదం జరిగిన తర్వాత సమయం చాలా విలువైనది - అదే స్వర్ణ సమయం.

రోడ్డు భద్రత - మనందరి బాధ్యత



- హెల్మెట్ ధరించండి.
- సీట్ బెల్ట్ వినియోగించండి.
- నిర్ణీత వేగాన్ని పాటించండి.
- డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకూడదు
- మత్తులో వాహనం నడపరాదు.

న్యాయం అందరికీ – న్యాయ సహాయం మీ హక్కు

TSLSA టోల్ ఫ్రీ నెం. 15100